తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
సోమవారం
20 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :



## బాణసంచా పేల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

○పోలీస్ శాఖ తరపున దీపావళి శుభాకాంక్షలు
○అనుమతులు లేకుండా క్రాకర్స్ అమ్మవద్దు
○ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** దీపావళి పండుగను పురస్కరించు కొని జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పీ కె.నరసింహ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు సంతోషంగా ఉత్సవాలు జరుపు కోవాలని, సంప్రదాయ పండుగలు అందరూ కలిసిమెలిసి నిర్వహించు కోవాలని కోరారు. ఉత్సవాల పేరుతో ఇతరు లను ఇబ్బందులకు గురి చేయొద్దని, మహిళలను గౌరవించాలని తెలిపారు. అధికారుల అనుమతి లేకుండా ఎక్కడ పడితే అక్కడ బాణాసంచా విక్రయాలు చేయవద్దని కోరారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకర సంఘ టనలను నివారించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. బాణాసంచా తయారీ దారులు, సరఫరాదారులు, విక్రయ దారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ప్రజ లందరూ కలిసిమెలిసి ప్రమాదాలకు దూరంగా ఉంటూ ఉత్సవాలు సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

## చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి

○దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి
○ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు
○మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని, దీపాల కాంతుల వలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని అన్నారు.చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణలోను చీకట్లు తొలగి మరలా అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించాలన్నారు.బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని సూచించారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

○ పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం
○ శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా ప్రాణాలను అర్పించిన పోలీసులకు ఘన నివాళులు

వార్తా 2వ పేజీలో

## దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, అక్టోబర్ 19(జనంసాక్షి)** రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అందరినీ ఏకం చేసే పండుగ దీపావళి అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఈ దీపావళి ఆనంద దీపావళి కావాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నామ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు నామ సూచించారు. ఈ దీపావళి ప్రజలందరికీ సర్వ శుభాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని నామ ఆ భగవంతుని ప్రార్థించారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



**హాలియా, అక్టోబర్ 19 జనంసాక్షి:** నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ నోముల భగత్ కుమార్ గారు దీపావళి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెలుగుల పండుగ అయిన దీపావళి ప్రతి ఇంటికి సంతోషం, సౌఖ్యం, శాంతి, ఐకమత్యాన్ని తీసుకురావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని, అందరూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆశిస్తున్నానని కోరారు.నియోజకవర్గ ప్రజలు సురక్షితంగా, ఆనందంగా దీపావళి పండుగను జరుపుకోవాలని నోముల భగత్ కుమార్ పిలుపునిచ్చారు.

### నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు..



**హాలీయా, అక్టోబర్ 18 జనంసాక్షి:** నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి దీపావళి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దీపావళి పండుగ వెలుగుల పండుగ అనిఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, ఐకమత్యం, సుఖ సంతోషా లు నింపాలని కోరుకుంటున్నాని.. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రజలందరూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.నియోజకవర్గ ప్రజలు దీపావళిని సురక్షితంగా, సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి పిలుపునిచ్చారు.




## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు దృష్టి పెట్టాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**మిర్యాలగూడ,అక్టోబర్ 19,( జనంసాక్షి)** రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న పాలకులు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం సరైనది కాదన్నారు.మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాసేవ మరిచిపోయి తిట్ల పురాణం వల్లించడం, ఆరోపణలు చేసుకోవడం పట్ల ప్రజలు అసహ్యించు కుంటున్నారన్నారు. బాధ్యతగా ఉండి సేవలందించి, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన పాలకులు వాటిని విస్మరించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో పేద వర్గాలు అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ముఖ్యంగా మిగతా 8లో

## మెగా జాబ్ మేళా గురించి విస్తృత ప్రచారం కల్పించాలి

### ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశం : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఈ నెల 25న హుజూర్ నగర్ లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.ఆదివారం మెగా జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ కె.సీతా రామారావు తో కలిసి సంబంధిత అధికారు లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించా లన్న లక్ష్యంతో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ నెల 25న హుజూర్ నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉదయం 8 గంటల నుండి జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాకు 150 కంపెనీలు రానున్నాయని,5 వేల వరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని వెల్లడించారు.ఈ జాబ్ మేళాకు టెన్త్ ,ఇంటర్, డిగ్రీ, పీజీ , ఐటిఐ, డిప్లొమా,ఎంబిఏ,బిటెక్, ఫార్మసీ తదితర కోర్సులలో ఉత్తీర్ణత కలిగిన, 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయసున్న నిరుద్యోగ యువత అర్హులని వివరించారు.ఈ జాబ్మేళాను జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకుగాను ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగులు, కరపత్రాలను పెద్ద ఎత్తున ముద్రించాలని,అన్ని పట్టణాలలో జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగులు ఏర్పాటు చేయాలని, గోడపత్రికలను బస్సులు, కళాశాలల వద్ద అతికించాలని చెప్పారు. జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, జాబ్ మేళా నిర్వహించనున్న పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కనే ఉన్న స్వర్ణ వేదిక ఫంక్షన్ హాలులో ఉదయం అల్పాహారం మొదలుకొని, మధ్యాహ్న భోజనం,అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.నిరుద్యోగ యువత జాబ్ మేళాకు వచ్చి ఉద్యోగాలు పొందే విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, జాబ్ మేళా హాజరయ్యే వారు 5 సెట్ల రెజ్యూమ్ తో పాటు , ఇటీవలి కాలంలో మిగతా 8లో

జనంసాక్షి

# పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

○ పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం

○ శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా ప్రాణాలను అర్పించిన పోలీసులకు ఘన నివాళులు





**కొండమల్లేపల్లి, అక్టోబర్ 19 (జనంసాక్షి):** శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అను నిత్యం పోరాడుతున్నారు. పౌరులందరూ ప్రశాంతంగా ఉండగలుగుతున్నామంటే అది పోలీసులు అప్రమత్తంగా ఉండడం వల్లే ఉన్నాం. ఉగ్రవాదం, తీవ్రవాదం, అసాంఘిక శక్తుల నుంచి ప్రజలను కాపాడేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. అందుకే పోలీస్ శాఖకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. సంఘవ్యతిరేక శక్తులతో పోరాడుతూ కొందరు పోలీసులు అసువులు బాసారు. అలాంటి అమరుల త్యాగాలు మరువలేనివి. వారిని స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం పోలీస్ ఫ్లాగ్ డే గా నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 21వ తేదీ పోలీసు శాఖలో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న రోజు. భారత్ చైనా సరిహద్దులోని లడక్ ప్రాంతంలో గల హాట్ స్ప్రింగ్స్ అనే ప్రదేశంలో 1959 అక్టోబర్ 21న చైనా సైనికులు దాడి చేసిన సంఘటనలో 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు నేలకొరిగారు. అప్పటి నుంచి వారిని స్మరించుకుంటూ ప్రతి యేటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల స్మారక దినంగా జరుపుకుంటున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీసు శాఖ పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుంది. విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారికి యావత్ పోలీసు శాఖ ఘనంగా నివాళులు అర్పించి వారి ఆశయ సాధన కోసం పని చేస్తామని ప్రతిన భూనడానికి పోలీసుల అమరవీరుల దినోత్సవం వేదికగా నిలుస్తోంది. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటారు. భారత్-చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటిబుగ్గ హాట్ స్ప్రింగ్స్ అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉంది. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాగాలైన లడక్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి. సరిహద్దు భద్రతాదళం,ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే మహత్తర బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ సిఆర్పిఎఫ్ బలగాలు నిర్వర్తించేవి. 1959 అక్టోబర్ 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది.ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్ర స్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసులు త్యాగాలు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేము వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత. నేర పరిశోధన, ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు అజరామం కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు కాఖీ డ్రస్, ఖరుకుదనం ఉన్న వెనుకాల ఉన్నది మనిషే కాబట్టి వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నాం వీరందరూ తమ కుటుంబాన్ని వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేసిన పోలీసు వారందరికీ పాదాభివందనాలు. అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలని, ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన పోలీస్ అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం అని శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేము. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ వారికి మా ఘన నివాళులు.

## మెగా జాబ్ మేళా గురించి విస్తృత ప్రచారం కల్పించాలి

తీసుకున్న రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో సహా హాజరుకావాలని కోరారు.నిరుద్యోగ యువత ఉన్న చోటు నుండే క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు.జాబ్ మేళా నిర్వహణపై ఈ నెల 22న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉదయం 11 గంటలకు సూర్యాపేటలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులతో సమావేశం నిర్వహించనున్నారని,ఈ సమావేశానికి ప్రిన్సిపల్స్ అందరూ హాజరుకావాలని కోరారు.సూర్యాపేటతో పాటు, నల్గొండ ,యాదాద్రి భువనగిరి జిల్లాల ఇంటర్మీడియట్ విద్యాధికారులతో సమన్వయం చేసుకొని అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు జాబ్ మేళా నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ,ప్రత్యేకించి వారి పరిధిలోని అన్ని కూడళ్ళు, బస్టాండ్లు ,జన సమర్థం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు ఏర్పాటు చేయించాలన్నారు.అన్ని బస్సులకు పోస్టర్లు అతికించేలా చూడాలని, ఆర్టీసీని రీజినల్ మేనేజర్ ను ఆదేశించారు.అదనపు కలెక్టర్ కె. సీతారామారావు ,ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిఆర్డిఓ, జిల్లా పరిశ్రమల మేనేజర్, జిల్లా ఇంటర్ వైద్యాధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి,జిల్లా ఉపాధి కల్పనాధికారి, టీజీఎస్ ఆర్టిసి ఆర్ఎం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాలకులు దృష్టి పెట్టాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సొంత ఇల్లు లేక అల్లాడిపోతున్నారని, పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సంఘాల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు చేసి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఎక్కువ మంది సిపిఎం అభ్యర్థులు గెలిచేలా ప్రణాళిక రూపొందించా లని సూచించారు. దీనికోసం కార్యకర్తలు క్షేత్రస్థాయిలోపనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, ఆయా మండలాల కార్యదర్శులు శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రొండి శ్రీనివాస్, జటంగి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రేమీడాల పరశురాములు, పోలబోయిన వరలక్ష్మి, అయూబ్,తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజద్, దయానంద్, గోవర్ధనా, కరిమున్నిసా తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ బిడ్డ ఉన్నతచదువుకు ఆర్థిక సాయం

### ఆదివాసీ సంఘాలచే రూ.113616 అందజేత



**కారేపల్లి, అక్టోబర్19(జనంసాక్షి) :** ఆదివాసీ బిడ్డ ఉన్నత చదువులకు ఆదివాసీ దాతలు, గోండ్వానా ఫౌండేషన్, ఆదివాసీ విద్యాసహాయ కేంద్రం, ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ పరిషత్ లు ఆదివారం ఆర్థిక సాయం అందించాయి. ఇల్లందు మండలం ఒడ్డుగూడెంకు చెందిన చీమల సైదులు (సాగర్) కుమార్తె చీమల దేవకినందన్ ఐఐటీ గుజరాత్‌లో సీటు సాధించింది. ఫీజులకు ఇబ్బందులు పడుతుండటంతో విషయం తెలుసుకున్న ఆదివాసీ సంఘాలు ముందుకు వచ్చి ఆదివాసీ దాతలు, గోండ్వానా ఫౌండేషన్, ఆదివాసీ విద్యాసహాయకేంద్రం ద్వారా సేకరించిన రూ. 1,01,116/- ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ పరిషత్ (2013 పోలీస్‌శాఖ) ద్వారా రూ. 12,500/-) మొత్తం 1,13,616/- లను యువతి చీమల దేవకినందన్ కు అందజేశారు. చదువులలో ప్రతిభ చూపుతున్న ఆమెను అదివాసీ నాయకులు సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, అడ్మిషన్ పొందిన వెంటనే ఫీజులు చెల్లించే విధంగా ఐటీడీఏ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈసంధర్బంగా దాతలకు గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు కఅతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నేతలు ముక్తిరాజు, కోడం వెంకటేశ్వర్లు, పొదెం రామ్మూర్తి లు భద్రాద్రి జిల్లా తుడుందెబ్బ కార్యదర్శి మోకాళ్ళ సతీష్ కుమార్, సింగరేణి మండల అధ్యక్షులు పులసం భద్రం, నాయకులు జబ్బా రామమూర్తి, ఆదివాసి ఉద్యోగుల సంఘం నాయకులు పూనెం సారయ్య, ఎట్టి పూర్ణచందర్‌రావు, గ్రామ పెద్దలు ఈసం ఈరన్న, కుంజ రామనాథం, బొర్ర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తమతో పాటు చదువుకొని ఇటీవల మరణించిన బాల్యమిత్రుని కుటుంబానికి ఆదివారం తోటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు.చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరి జెడ్పిహెచ్ఎస్ లో 2009- 10లో పదవ తరగతి చదివిన నాటి విద్యార్థులంతా కలిసి ఇటీవల మరణించిన తమ బాల్యమిత్రుడు శివ శంకర్ కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండి తమతో కలిసిమెలిసి చదివిన మిత్రుని మరణం బాధించిందని అన్నారు. శివశంకర్ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.



## ప్రమాదాలు జరగకుండా దీపావళి జరుపుకోవాలి

### ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు



**పినపాక, అక్టోబర్ 19(జనం సాక్షి):** దీపావళి పండుగను ఆనందంగా, ప్రమాదరహితంగా జరుప కోవాలని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు కోరారు. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ లో మాట్లాడారు. టపాసులు పేల్చేటప్పుడు నిర్లక్ష్యం ప్రాణాంతక మవుతుందని హెచ్చరించారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే టపాసులు పేల్చాలని, గ్యాస్ సిలిండర్లు, పెట్రోలు, డీజిల్ వంటి ద్రవ ఇంధనాల సమీపంలో టపాసులు కాల్చరాదని సూచించారు.బహిరంగ ప్రదేశాల్లో టపాసులు కాల్చేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా, శబ్ద కాలుష్యం నియంత్రణ నిబంధనలు పాటించాలని సూచించారు.అనుమతి లేకుండా టపాసుల దుకాణాలు లేదా గిడ్డంగులు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్ లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరిస్తేనే పండుగ సురక్షితంగా, సంతోషంగా సాగుతుందని సీఐ అన్నారు.

# లేబర్ కోడ్ రద్దుకై మరో ఉద్యమం తప్పదు..

## సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్

కనగల్ అక్టోబర్ 19 (జనంసాక్షి)

కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే విధంగా లేబర్ కోడ్ విధానాన్ని తెచ్చిందని ఈ విధానా రద్దుకై మరో ఉద్యమం తప్పదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ పునరుద్ఘాటించారు. సిఐటియు జిల్లా 7 వ మహాసభలను ఆదివారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ పోలే సాంబయ్య అధ్యక్షతననిర్వహించారు. మహాసభలను ప్రారంభించే ముందు కార్మికుల హక్కుల సాధన సూచికగా జెండా ఆవిష్కరణ చేశారు . అనంతరం సభలో సుధాకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న మల్టీపర్పస్ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిందని అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతున్న ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారి పాలనతో జిపి వర్కర్లకు




పనిభారం ఎక్కువైందని గుర్తు చేశారు. పని తగ్గట్టు వేతనం రావడం లేదని అందులోనే కోతలు విధించి వేతనాలు ఇస్తున్నారని అవి కూడా సకాలంలో అందక జిపి వర్కర్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జిపి వర్కర్లకు డ్రెస్ కోడ్ తో పాటు సబ్బులు, చెప్పులు, ఇతర మౌలిక సదుపాయాలు అందడం లేదన్నారు. మల్టీ పరస్ విధానాన్ని రద్దుచేసి అర్హత కలిగిన జిపి కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న హామీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నపాక లక్ష్మీనారాయణ, పోలే సత్యనారాయణ, కానుగు లింగస్వామి,జిల్లా విజయ్ కుమార్, ఏర్పుల యాదయ్య, వినోదు, జానయ్య, ఎండి జహీర్, రామలింగయ్య, వెంకటేశం సర్వయ్య, ముత్యాలు, జిపి కార్మికులు పాల్గొన్నారు.





# అనంతగిరి నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

**కోదాడ,( జనంసాక్షి):** జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిమెట్ల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం జర్నలిస్టుల సంఘం యూనియన్ నాయకులు, జిల్లా మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఆదేశాలతో, టియుడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ కోదాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిచలం నరేష్ సూచనలతో మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా రామకృష్ణ,వెంకటేశ్వర్లకు మద్దతు తెలిపారు. వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన రామకృష్ణకు, రెండవసారి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వెంకటేశ్వర్లకు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిరువురూ మాట్లాడుతూసమాజ సేవలో నాలుగో స్తంభంగా పిలువబడే జర్నలిస్టుల సేవలను గుర్తించాలని నిత్యం వార్తా సేకరణతో ప్రజలకు అవగాహన కల్పించి వారిని మేల్కొల్పే విధంగా జర్నలిస్టులు వ్యవహరిస్తున్న తీరు అమోఘం అని అన్నారు. అలాంటి జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా పాటుపడాలని కోరారు.నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ తమ సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొలిచలం శ్రీను,బూరా సత్యనారాయణ,మట్టపల్లి ఉపేందర్,గద్దె రాంబాబు,బెల్లంకొండ సతీష్, బానోత్ రవి,శ్రీరామ్ రవి,కొలిచలం హరిబాబు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యం

## కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేత..



**భువనగిరి అక్టోబర్ 19(జనంసాక్షి)** కుమ్మరులు అన్ని రంగాలలో ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ కోశాధికారి ఆమంచి రాజలింగం ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం లు అన్నారు. ఆదివారం పట్టణం లోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మర సంఘం నూతన కమిటీ కి నియామాకపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో అవకాశం ఉన్నచోట తప్పనిసరిగా మనం పోటీలో నిలవాలని సూచించారు. కుమ్మరి హక్కుల సాధన కోసం రాబోవు రోజులలో కార్యచరణ సిద్ధం చేస్తామని తెలిపారు. నియామకపు పత్రాలు అందుకున్న వారిలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శి దరిపెల్లి ప్రవీణ్ కోశాధికారి తాడూరు ఆంజనేయులు అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేశం వృత్తిదారుల విభాగం జిల్లా అధ్యక్షులు చిన్నగారి కృష్ణ ఉద్యోగ విభాగం అధ్యక్షులు తాడూరి సత్యం లీగల్ సేల్ విభాగం అధ్యక్షులు తాడూరి బాల మల్లేష్ రాజకీయ విభాగం అధ్యక్షులు మార్పాకుల బిక్షపతి జీవిలికపల్లి వెంకటలతో పాటుజిల్లా ఉపాధ్యక్షులు చినగారి బలరాం లకు నియామాకపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాజకీయ విభాగ అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య వృత్తిదారుల విభాగం అధ్యక్షులు గుండాల గోవర్ధన్ యువత విభాగం అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు కుమ్మంబటి సత్యనారాయణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య రాష్ట్ర కార్యదర్శి జిల్లాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మద్దతు ధర పొందాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని రాంకోటితండాలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రైతులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, పీసీసీ ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,నాయకులు మకట్ లాల్, మెప్మా కోఆర్డినేటర్ శ్వేత, ఏరియా కోఆర్డినేటర్ ఉమారాణి, ఆర్పీ జ్యోతి, చిలకమ్మ, లక్ష్మి, బాల, సుధాకర్, కృష్ణ, మోతిలాల్, హను, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

## పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ దంపతులు



**మిర్యాలగూడ, అక్టోబర్ 19, ( జనం సాక్షి )** వెలుగులు నింపే దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ దంపతులు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఆనవాయితీగా జరుగుతున్న ఈ వితరణ కార్యక్రమాన్ని ఈ ఏడు కొనసాగించటం ఆనందంగా ఉందన్నారు. కోడి కూయకముందే వేకువ జామున లేచి, ఎండనక వాననకా పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బంది సేవలు గొప్పవని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. చిరు కానుకగా కార్మికులకు నూతన వస్త్రాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు,సిబ్బంది ఉన్నారు.

# కళేబారాలకు తరలిస్తున్న గోవుల పట్టివేత

**మర్రిగూడ, అక్టోబర్ 19( జనంసాక్షి)** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం లోని అజిలాపురం గ్రామంలో శనివారం రాత్రి కళేబరాలకు తరలిస్తున్న 78 గోవులు పట్టివేత. మర్రిగూడ ఎస్ఐ మునుగల కృష్ణారెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం నల్లగొండ జిల్లా తిరుమలగిరి మండలంలోని గరికనేటి తండా నుండి కొందరు వ్యక్తులు శనివారం సాయంత్రం మూడు గంటల సమయంలో మర్రిగూడ మండలం కొండూరు, అజిలాపురం మీదుగా హైదరాబాద్ కళేబరాలకు తరలిస్తున్నారని సమాచారం మేరకు అజిలాపురం గ్రామంలో 78 పశువులను పట్టుకొని కేసు నమోదు చేసి శంషాబాద్ (ముచింతల్) గోశాలకు తరలించినట్లు ఎస్సై మునగాల కృష్ణారెడ్డి తెలిపారు.



# గుర్రంపోడు మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి కొండల గౌడ్ దీపావళి శుభాకాంక్షలు

**గుర్రంపోడు: అక్టోబర్ 19 (జనంసాక్షి)** మనం పయనించే ప్రగతిపథంలో అడుగడుగునా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఉద్బోధించారు. దీపావళి సందర్భంగా గుర్రంపోడు మండల ప్రజలకు కాంగ్రెస్ నాయకులు గాలి కొండల గౌడ్, శుభాకంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలే వెలుగుల పండుగా దీపావళికి హిందూ సంస్కృతిలో విశేషమైన ప్రాశస్త్యం ఉన్నదని పేర్కొన్నారు.



## మిత్రుడి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు



తుంగతుర్తి అక్టోబర్ 19 (జనంసాక్షి) నిరుపేద మిత్రుడు నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి బాల్యమిత్రులు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన నిరుపేద షేక్ బాషా ఇటీవల అతనికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది. అతడితో చిన్ననాటి నుండి చదువుకున్న2008..2009 విద్యా సంవత్సరం పదవ తరగతి మిత్రులు అందరూ కలిసి15 వేల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసి స్నేహానికి ప్రతిరూపంగా నిలిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో చదువుకున్న వ్యక్తి నిరుపేదరికంలో ఉంటూ ఉండడానికి ఇల్లు లేకపోవడంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా తమ వంతుగా ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సహాయం అందజేసిన వారిలో మిరియాల యాకేష్, గిలకత్తుల మహేష్, పసుపులేటి వెంకన్న, చిటపాక శ్రీను, సందీప్, మహేష్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి పది బెంచీలు వితరణ..

### ఔదార్యం చాటుకున్న ఎన్నారై గోర్స్ ఫౌండేషన్ యూఎస్ఏ

మద్రిగూడ, అక్టోబర్ 19 (జనం సాక్షి ) మద్రిగూడ మండలంలోని సరంపేట తండా కు చెందిన ఎన్నారై రమావత్ కృష్ణ నాయక్ ప్రభుత్వ ఆసుపత్రికి ఎన్నారై గోర్స్ ఫౌండేషన్ యూఎస్ఏ ఆధ్వర్యంలో 50000 వేల రూపాయల విలువ గల పది బెంచీలును ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్,రమావత్ లాల్ సింగ్ నాయక్, రమావత్ విజయ కుమార్ , శ్రీను నాయక్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు,




## చీకటిని పారద్రోలే

# వెలుగుల పండుగ దీపావళి

- దీపాల కాంతులవలె ప్రతి రైతు ఇంటా వెలుగులు నిండాలి
- ఉమ్మడి వేములపల్లి మండలప్రజలందరికీదీపావళి శుభాకాంక్షలు
- సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గడ్డం స్వర్ధర్ రెడ్డి



**వేములపల్లి అక్టోబర్ 19(జనంసాక్షి) :** చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని,దీపాల కాంతులవలె సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ప్రతి రైతు ఇంట వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికి వేములపల్లి మండలం సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గడ్డం స్వర్ధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచిసాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో ప్రజలందరికీ జీవితాలలో చీకట్లు తొలగి పాడిపంటలతో సుఖసంతోషాలతో అభివృద్ధి తో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించాలన్నారు.దీపావళి పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరు బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని ఆయన సూచించారు.

## సాయి తిరుమల మోటార్స్ మల్టీ బ్రాండ్ షోరూంను ప్రారంభించిన గాలి రవికుమార్ గౌడ్



గుర్రంపోడు అక్టోబర్ 19 (జనంసాక్షి) :నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని నాంపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన సాయి తిరుమల మోటార్స్ మల్టీ బ్రాండ్ బైక్ షోరూం %డ%ఆటో ఫైనాన్స్ ను ఆదివారం గుర్రంపోడు మండలం మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయి తిరుమల మోటార్స్ ప్రొప్రైటర్ బివి రమణ రాజు మాట్లాడుతూ..మా వద్ద టీవీఎస్, బజాజ్,హీరో,సుజుకి కంపెనీలకు సంబంధించిన అన్ని రకముల బైకులు, స్కూటీలు లభిస్తాయని అదేవిధంగా ఫైనాన్స్ సౌకర్యం కూడా ఉందని, పాత వెహికల్స్ కు రీ ఫైనాన్స్ సౌకర్యం కూడా ఉందని అన్నారు.గుర్రంపోడు మండల ప్రజలు తమ వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్వీ టీవీఎస్ షోరూం జనరల్ మేనేజర్ శివకుమార్,మాజీ ఎంపీటీసీ కడారి సైదులు,మోతీలాల్, సాయికృష్ణ, గుర్రంపోడు మండల నాయకులు రావుల సైదులు (ఆర్.ఎస్)గౌడ్,జాల యాదయ్య,బుషిపాక శ్రీనివాస్, నరసింహా చారి, తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు మద్దతు ధర కల్పించాలి

### వర్షాలకు దెబ్బతిన పంటలను పరిహారం చెల్లించాలి - సిపిఎం




**కారేపల్లి, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** అకాల వర్షాలు, చీడ పీడలను తట్టుకోని రైతు చేతికి పంట వస్తున్న దశలో రైతు మద్దతు ధర అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం బృందాలు ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించాయి. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబారి పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పోలాలు బీడబీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు సీపీఐ(ఎం) నేతలకు వివరించారు. అధిక వర్షాలతో పెసర పంట చేతికి రాకుండా పోయిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితి సరిగా లేక పంటలు రక్షించుకోవటానికి రైతులు అవస్థలు పడ్డారన్నారు. యూరియా కొరతతో రైతుకు పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిందన్నారు. రైతుకు గిట్టుబాటు కావాలంటే పత్తి కొనుగోలు సీసీఐ కేంద్రాలను జరిపించి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లిలో వెంటనే సీసీఐ కేంద్రాన్ని తెరిచి మద్దతు ధర రూ.7710తో కొనుగోలు ప్రారంభించాలన్నారు. అధిక వర్షాలతో పంటలు నష్టపోయాయని వాటిని అంచనా వేసిన ప్రభుత్వం పరిహారం ఇవ్వటంలో జాప్యం చేస్తుందన్నారు. పంట నష్టపోయినరైతులను ఆదుకోవాలని కోరారు. యాసంగిలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంకు ఇంతవరకు బోనస్ రైతు ఖాతాలలో జమ చేయలేదన్నారు. వచ్చే రబీకి సంబంధించి వెంటనే రైతు భరోసా పైకాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పోతర్ల నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బొజెడ్ల గోవిందరావు, వల్లపు లింగయ్య, కరపటి లక్ష్మయ్య, పాయం ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో అండగా నిలిచిన బాల్య మిత్రులు

### సైదులు కుటుంబానికి రూ.1లక్ష 25 వేలు ఆర్థిక సాయం

వేములపల్లి అక్టోబర్ 19 (జనంసాక్షి) తమతో పాటు చదువుకున్న స్నేహితుడు వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన బుల్లెపల్లి సైదులు మృతి చెందడంతో ఆయన కుటుంబానికి స్నేహితులు, తాను విద్య బుద్ధులు నేర్పిన విద్యార్థులు,సహచరఉపాధ్యాయులు అండగా నిలిచి మృతుని కుటుంబానికి ఒక లక్ష 25వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆదివారం ఆర్థికసాయం అందజేశారు.వేములపల్లిమండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన బుల్లెపల్లి సైదులు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. గతంలో ఆయన ప్రైవేట్ పాఠశాలలోఉపాధ్యాయు నిగా పనిచేసే సైదులు మృతి చెందిన విషయం తెలుసుకున్న తన పదవ తరగతి క్లాస్ మేట్లు రూ.50 వేలు, తనతోపాటు విద్యను బోధించిన ఉపాధ్యాయులు రూ.35 వేలు , విద్యను అభ్యసించిన త్రిపురారం మండల కేంద్రంలోని విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రూ.40 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులతో పాటుఉపాధ్యాయులు,విద్యార్థులుపాల్గొన్నారు.



# టీసీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా డా. కూరపాటి ప్రదీప్ , కార్యదర్శి గా వీరేష్ గౌడ్ ప్రకటించిన తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరం గురువ రెడ్డి..

**ఖమ్మం, అక్టోబర్ 19, (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా ప్రైవేట్ వైద్య రంగంలో తన విశేష సేవలతో ప్రముఖ వైద్యులుగా గుర్తింపు పొందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, న్యాయవాది, సమాజ సేవకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటికి మరో ప్రతిష్టాత్మక ఘనత దక్కింది. డాక్టర్ ప్రదీప్ కుమార్ ను తాజాగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురవరెడ్డి ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆది వారం నాడు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి ఖమ్మం విచ్చేసి డాక్టర్ ప్రదీప్ ను వీరేశ్ గౌడ్ ను సత్కరించి అభినందించారు. హెచ్‌సిఎలో జరిగిన అవినీతి, అక్రమాల గురించి డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రికెటర్లను ప్రోత్సహించడానికి టిసిఎ ఎల్లప్పుడూ ముందుంటుందని గత 30 సంవత్సరాలుగా హెచ్ సి ఎ లో జరిగిన అవినీతిని ఖండించారు. ఇక నుంచి టి సి ఎ గ్రామీణ స్థాయి నుంచి క్రికెటర్లను ప్రోత్సహిస్తుందని పారదర్శకంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా వారు చెప్పారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర సభ్యులందరికీ విజయ్ చందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వీరేష్ గౌడ్ మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఖమ్మం జిల్లా టిసిఎ ఖమ్మం క్రికెటర్ల సెలక్షన్ జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా



ఎంపికైన డాక్టర్ ప్రదీప్‌కి ఖమ్మం లోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# విజయ్ భాస్కర్ రెడ్డికి నివాళి



**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి సోదరుడు బీరెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి అనారోగ్యంతో మరణించారు. ఆయన పార్థివదేహానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,అమరగాని వెంకన్న,యూత్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్ బాబు,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, ప్రచార కార్యదర్శి షకీనా,ఉస్మాన్, రాజు గౌడ్, అశోక్,రవి, రామారావు,శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య తదితరులు ఉన్నారు.

# ఏకల్ అభియాన్ ఉత్తర తెలంగాణ ఉపాధ్యక్షునిగా బోడ పూణ్య నాయక్ ఎన్నిక





**టేకులపల్లి, అక్టోబర్ 19(జనంసాక్షి):** ఏకల్ అభియాన్ నాన్ ప్రాఫిట్ మేకింగ్ సంస్థలో ఉత్తర తెలంగాణ విభాగానికి టేకులపల్లి మండలానికి చెందిన బోడ పుణ్య నాయక్ ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక పట్ల పుణ్య నాయక్ ఆనందం వ్యక్తం చేస్తూ నియామకంలో తనకు సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంస్థకు పరిచయం చేసి, వెన్నంటి నడిపించిన ఏకల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సతీష్ ఖండేల్వాల్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఏకల్ అభియాన్ నార్త్ తెలంగాణ శాఖలో ప్రభాగ్ సమితి ప్రముఖులు, ఉత్తర తెలంగాణ సంభాగ్ సమితి ప్రముఖులు, ఉత్తర ఆంధ్ర సంభాగ్ సమితి ప్రముఖులు, విజయవాడ అంచల్ సమితి, భద్రాద్రి కొత్తగూడెం అంచల్ సమితి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సంస్థ ద్వారా గ్రామాల్లోని షెడ్యూల్డ్ ట్రైబ్స్ పిల్లల విద్యా, ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపరచడానిక తన వంతు కృషి చేస్తానని పుణ్య నాయక్ తెలిపారు. పునియా నాయక్ కు డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ శుభాకాంక్షలు తెలిపారు. ఏకల్ అభియాన్ ఉత్తర్ తెలంగాణ సంభాగ్ సమితి వైస్ ప్రెసిడెంట్ గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి నివాసి గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ డైరెక్టర్ బోడ పునియా నాయక్ ఏకల్ అభియాన్ చైతన్య కార్యక్రమాలకు ముందుకు తీసుకువెళ్లేందుకు తెలంగాణ రాష్ట్ర కమిటీచే బాధ్యత స్వీకరించి ఎన్నుకొని సంకల్పం చేయించారు. జిల్లాలో 130 ఏకల్ సాయం కాలిన పాఠశాలల ఆచార్యులు విద్యార్థులు వారి తల్లిదండ్రుల తరపున జిల్లా ఏకల్ అభియాన్ అధ్యక్షుడిగా యత్రిపరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ పుష్పగుచ్ఛ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అప్పలరాజు, కార్యదర్శి వాసుదేవరావు, సమితి సభ్యులు ఏకల్ పూర్తి సమయ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవదాస్ కుటుంబానికి మట్టా దయానంద్ పరామర్శ



**కల్లూరు అక్టోబర్ 19(జనంసాక్షి)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఉబ్బన దేవదాస్ కుటుంబాన్ని ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పరామర్శించారు. దేవదాస్ కుమారుడు ఉబ్బన అశోక్ ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి దేవదాసు గృహానికి చేరుకొని కీర్తిశేషులు ఉబ్బన అశోక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పసుమర్తి చందర్రావు,, ఆలకుంట నరసింహారావు, బైర్ల కాంతారావు, నోటి కృష్ణారెడ్డి, మూకర విజయరావు , ఉబ్బన రాంబాబు, జంగం నరసింహారావు నోటి కృష్ణారెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు.

# పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, అక్టోబర్ 19(జనంసాక్షి):** టేకులపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం పలు గ్రామాలను పర్యటించి పలువురి కుటుంబాలను పరామర్శించారు. ముత్యాలంపాడు పడమటి గుంపులో వట్టం స్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతిక ఆయన సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకులు క్రీస్తు శేషులు కొట్టెం చిన్న రాములు సతీమణి కొట్టెం భద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతుం డడం తో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల తెలుగూరు గ్రామానికి చెందిన లక్కినేని పుల్లయ్య కూతురు సరోజ అనుమానాస్పదంగా మృతి చెందడంతో పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, బేతంపూడి సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు, కాంగ్రెస్ నాయకులు లక్కినేని శ్యామ్, కాలె ప్రసాద్ రావు, కోరం సురేందర్, ఈది గణేష్, లక్కినేని మురళి, లక్కినేని వెంకటేశ్వరరావు, నర్సింగ్ లక్ష్మయ్య, ఐ ఎన్ టి యు సి నాయకులు ఎస్ కే జానీమియా, భానోత్ రవి, మాలోతు రాందాస్ తదితరులు ఉన్నారు.







# దీపావళి సందర్భంగా జాగ్రత్తలు తప్పనిసరి

**- ఈ బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్**

**పినపాక, అక్టోబర్ 19(జనం సాక్షి):** దీపావళి సందర్భంగా టపాసులు అమ్మే వ్యాపారస్తులు, ఇళ్లలో టపాసులు పేల్చే ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఈ బయ్యారం వర్తక సంఘం అధ్యక్షులు సురేష్ తెలియజేశారు. ఆదివారం సాయంత్రం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో వర్తక సంఘం సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు . టపాసులు దుకాణదారులు పోలీసులు, ఫైర్ సిబ్బంది సూచించిన నియమ నిబంధన తప్పనిసరిగా పాటించాలన్నారు. కచ్చితంగా టపాసు దుకాణాల ప్రదేశాల్లో డ్రమ్ము నీళ్లు, ఇసుక ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్క దుకాణాల దారుడు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో వర్తక సంఘం సభ్యులు ఉపాధ్యక్షులు లక్ష్మణాచారి, సాయిబాబా, ఆకుల సత్యనారాయణ, లక్ష్మణ్, వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.





# సేవ చేయాలంటే పదవులు అవసరం లేదు

## మంచి మనసుంటే చాలు

**కస్తూరిబా బాలికల పాఠశాలలో 1 కోటి 50 లక్షల సొంత నిధులతో మౌలిక సదుపాయాలు**



**కస్తూరిబా బాలిక పాఠశాలలో** పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా అని 14 మంది సిబ్బందికి చాలా తక్కువ వేతనాలు వస్తున్నాయని నా దృష్టికి తీసుకువచ్చారు.ప్రభుత్వంతో మాట్లాడి వాళ్ళ వేతనాల పెంపు కోసం కృషి చేస్తాను అని ప్రభుత్వం వాళ్ల వేతనాలు పెంచే వరకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రతినెల వాళ్ళ అకౌంట్లోకి 5000 రూపాయల చొప్పున 14 మందికి 70 వేల రూపాయలు ఇస్తాను హామీ ఇచ్చారు.



**మర్రిగూడ, అక్టోబర్ 19 (జనం సాక్షి) :**

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మరిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1 కోటి 50 లక్షల సొంత నిధులతో నిర్మించిన మెరుగైన మౌలిక సదుపాయాలను( 9 నూతన తరగతి గదులు, 36 బాత్రూంలు, రెండు ఎకరాల ప్లే గ్రౌండ్ మొదలుగునవి ) ప్రారంభించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...

మర్రిగూడ మండలంలోని కస్తూర్బా పాఠశాలలో కోటి యాభై లక్షలతో నిర్మించిన 9అదనపు గదులు మరియు రెండు ఎకరాలలో ప్లేగ్రౌండ్, 36 బాత్రూమ్స్ మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. ప్రారంభానికి విచ్చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భార్య సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మికి పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మర్రిగూడ కస్తూరిబా పాఠశాల ఒక్కటే కాదు మనుగోడు నియోజకవర్గం లో ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలలలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తాం. ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు బాగా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు పేరు తెస్తూ ఈ ప్రాంతానికి కూడా పేరు తీసుకురావాలి విద్యార్థులను ప్రోతించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుంది అని అన్నారు.

నియోజకవర్గంలో తండ్రులు కోల్పోయిన ఎంతో మంది పిల్లలకు పోస్ట్ ఆఫీస్‌లో లక్ష రూపాయల డిపాజిట్ చేస్తూ సహాయం చేశారని గుర్తు చేశారు.కొందరు నన్ను ఎంపీగా పోటీ చేయమని సేవ చేయాలంటే పదవులు అవసరం లేదు మంచి మనసుంటే చాలు అని అన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన ను పెంపొందించాల్సిన బాధ్యత టీచర్లతో పాటు పాటు తల్లిదండ్రులకు కూడా ఉంటుంది అని అన్నారు. విద్యార్థినులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో పాటు కలిసి సహపంక్తి భోజనం చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,సివిల్ ఇంజనీర్ శివాజీ,ఎంఈఓ బిట్టు శ్రీనివాస్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమనేని రవీందర్రావు,మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసిలు పాశం సురేందర్ రెడ్డి, మేతరి యాదయ్య, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**నియోజకవర్గంలో మొత్తం 18 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలకు వచ్చినప్పుడు విద్యార్థులు వాళ్ళ బాధలు చెబితే నాకు భాధేసింది అని ఆరోజే అనుకున్న ఏదో ఒక చోట ప్రారంభించాలని ఈరోజు మర్రిగూడ నుంచి ప్రారంభించారని అన్నారు. అదేవిధంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పదివేల మందికి పరీక్షలు నిర్వహించి 1500 మందికి ఆపరేషన్లు చేయించామని అన్నారు. మునుగోడు ప్రజల తరఫున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.**

